క్లుప్తంగా

మూడో రోజు 260 ఓట్ల దాఖలు

వెంకటాచలం : సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి వెంకటాచలంలోని క్యూబా ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం 260 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ రూపంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో మొత్తం 1,268 మందికి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా తొలి రోజు 387, రెండో రోజు 608, మూడో రోజు 260 కలిపి మొత్తం 1,255 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిగిలిన 13 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది.

మాజీ సర్పంచ్ మృతికి నివాళి


బుజ్జమ్మ (ఫైల్)

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని జొన్నవాడ మాజీ సర్పంచ్ పుట్టా బుజ్జమ్మ(75) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. ఆమె మృతికి గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు పి.మోహనమురళీకృష్ణ, బాలకృష్ణ తదితరులు నివాళి అర్పించారు. ఆమె కుమారుడు మల్లికార్జునతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. బుజ్జమ్మ సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేశారని గుర్తుచేశారు.

పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు



మనుబోలు : పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా మండలంలోని 42 పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తున్నట్లు తహసీల్దార్ చిరంజీవి తెలిపారు. మనుబోలు జెడ్పీ హైస్కూల్లోని పోలింగ్ కేంద్రంలో మంగళవారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారని తెలియజేశారు. అనంతరం వాటిని వెబ్ క్యాస్టింగ్‌కు అనుసంధానిస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయన్నారు.

జయప్రదం చేయండి


మాట్లాడుతున్న నాయకులు

మనుబోలు : మనుబోలు మండల కేంద్రంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బుధవారం తలపెట్టిన ర్యాలీ, బహిరంగ సభలను జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం సమావేశమై చర్చించారు. భారీ ఎత్తున పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు హరగోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రవీంధర్‌రెడ్డి, రమేష్, రఫీ, కోటేశ్వరగౌడ్, సుధాకర్‌రెడ్డి, పెంచలయ్య, కమలాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘన నివాళి


నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఆశ్రమ సభ్యులు

ఇందుకూరుపేట : మండలంలోని పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో అల్లూరి సీతారామరాజు, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు చేసిన సేవలను ఆశ్రమ కో–కన్వీనర్ నెల్లూరు రవీంద్రరెడ్డి వివరించారు. తొలుత ఆశ్రమ ఆవరణలోని గాంధీ, స్థలదాత పొణకా కనకమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆశ్రమ కోర్ కమిటీ సభ్యురాలు గంపల మంజుల, మేనేజర్ మనోజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

బార్లు, మద్యం దుకాణాల్లో తనిఖీలు

కావలి: పట్టణంలోని బార్లు, మద్యం దుకాణాలను డీపీఅండ్‌ఈఓ నెల్లూరు నాగమల్లేశ్వర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రేఖ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మద్యం అమ్మకాలు, నిల్వలను పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయాలు సాగించినా, గతేడాది అమ్మకాలకు మించి విక్రయాలు జరిపినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి మేరకు 11న సాయంత్రం నుంచి 13వ తేదీ సాయంత్రం వరకు బార్లు, మద్యం షాపులు మూసివేయాలని సూచించారు.

అభివృద్ధిని వివరిస్తూ.. సంక్షేమాన్ని తెలియజేస్తూ..


ఎస్సీ కాలనీలో వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తున్న మంత్రి కాకాణి


నందివాయలో క్రేన్ సాయంతో గజమాల సత్కారం

- పలు గ్రామాల్లో మంత్రి కాకాణి విస్తృత ప్రచారం
- ఘన స్వాగతం పలికిన ప్రజలు

పొదలకూరు : ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ.. ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ గ్రామాల్లో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. మండలంలోని నందివాయ, అయ్యగారిపాళెం, చాటగొట్ల, మరుపూరు గ్రామాల్లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. తొలుత ఆయా గ్రామాల్లో ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాకాణి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ ప్రచారం సాగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల ప్రజలు తనను సొంత బిడ్డలా చూసుకుంటున్నట్లు తెలిపారు. ఒక్క ఫోన్ చేస్తే పనిచేసి పెడుతానని, నా మనుషులు ఎప్పుడు వచ్చినా విసుగు, విరామం లేకుండా పనులు చేస్తానని చెప్పారు. గ్రామాల్లో సిమెంటురోడ్లు, సైడ్‌డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేశామని వివరించారు. పంటలు పండించుకునేందుకు సాగునీటిని అందించామన్నారు. ఇంకా గ్రామాల్లో ఏదైనా సమస్య ఉంటే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఐదేళ్లు అన్నివర్గాలకు మేలు చేసిన వైఎస్సార్‌సీపీకి ప్రజలు మద్దతు తెలపాలని, ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, మాజీ ఎంపీపీ కోనం చినబ్రహ్మయ్య, పార్టీ నేతలు చెంచురామయ్య, శ్రీనివాసులురెడ్డి, మోహన్‌రెడ్డి, ఏనుగు శశిధర్‌రెడ్డి, సర్పంచ్‌లు ప్రమీలమ్మ, నాగయ్య, శ్రీకళ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం


ప్రజలకు నమస్కారం చేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

- కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు : పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని కోవూరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ కోవూరు అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కోరారు. మండలంలోని పాటూరు పంచాయతీ పరిధిలో ఆయన మంగళవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. తొలుత స్థానికులు ఎమ్మెల్యే ప్రసన్నకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. మే 13వ తేదీన ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకుంటే రాష్ట్రం సుభిక్షం ఉంటుందన్నారు. చంద్రబాబు జనసేన, బీజేపీతో కలిసి ప్రజలను మోసం చేయడానికి మరోసారి వస్తున్నాడని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. టీడీపీ తరఫున పోటీ చేస్తున్న వేమిరెడ్డి దంపతులకు పేదలంటే పడదని, ఇది గతంలో అనేక సార్లు నిరూపితమైందన్నారు. వారికి డబ్బున్న పారిశ్రామికవేత్తలంటేనే ఇష్టమని తెలిపారు. టీడీపీకి ఓటు వేస్తే సంక్షేమ పథకాలు రావని, ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఇంత కాలం మీ కష్టసుఖాల్లో తోడుగా ఉన్న తనకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సర్పంచ్ శ్రీదేవి, వైఎస్సార్‌సీపీ నేతలు ఆదినారాయణరెడ్డి, కేత మల్లికార్జున్, ప్రసాద్, సుబ్బారాయుడు, విజయసేనారెడ్డి, ప్రసాద్, మధురెడ్డి, సుధాకర్‌రెడ్డి, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి


గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ రాంబాబు

మనుబోలు : సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరూ సహకరించాలని సీఐ రాంబాబు గ్రామస్తులకు సూచించారు. మండలంలోని సమస్యాత్మక గ్రామమైన వీరంపల్లిలో సోమవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాన్ని సీఐ నిర్వహించారు. అక్కడి పరిస్థితులపై స్థానికులతో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి గొడవలు పెట్టుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా అన్నిచర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలింగ్ సందర్భంగా బయటి వ్యక్తులు, అనుమానితులు ఎవరైనా తారసపడితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. శాంతి భద్రతలను కాపాడే విషయంలో స్థానికులు సహకరించాలని కోరారు. ఆయన వెంట మనుబోలు ఎస్సై అజయ్ కుమార్ ఉన్నారు.

గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలి


వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న అదనపు డీఎంహెచ్‌ఓ

కొడవలూరు : ఎండల నేపథ్యంలో గర్భిణులు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు డీఎంహెచ్‌ఓ ఖాదర్‌వలి సూచించారు. కొడవలూరు పీహెచ్‌సీలో మంగళవారం జరిగిన ఆశా వర్కర్ల సమావేశానికి ఆయన హాజరై, మాట్లాడారు. గర్భిణులు ఎండల్లో బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించడంతో పాటు ఓఆర్‌ఎస్ ప్యాకెట్‌లను అందజేయాలని చెప్పారు. అదే విధంగా రక్తశాతాన్ని పరిశీలించి రక్తహీనత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో వైద్యాధికారులు ఎం.రామకృష్ణ, జి.బాలచంద్రబాబు, సీహెచ్‌ఓ సోమశేఖర్, హెచ్‌వీ సుజాత, హెచ్‌ఏ షఫీ ఉద్దీన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో టీడీపీ నేతల చేరిక


వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే ప్రసన్న

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని కాగులపాడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు ఎస్.వెంకటసుబ్బయ్య, ఎస్.ప్రసన్న మంగళవారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. నెల్లూరులోని ఎమ్మెల్యే నివాసంలో ఈ కార్యక్రమంలో జరిగింది. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే ప్రసన్న వైఎస్సార్‌సీపీ కండువా వేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేణుంబాక విజయసాయిరెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, వేణు, మహేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

తోడేరులో కాకాణి రమణారెడ్డి వర్ధంతి


రమణారెడ్డి ఘాట్ వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి కాకాణి దంపతులు

పొదలకూరు : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తండ్రి మాజీ సమితి అధ్యక్షుడు కాకాణి రమణారెడ్డి తృతీయ వర్ధంతి మంగళవారం తోడేరులో నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి ఘాట్ వద్దకు కుటుంబ సభ్యులు చేరుకుని నివాళులర్పించారు. తన తండ్రి లేనిలోటు తీర్చలేనిదని మంత్రి కాకాణి భావోద్వేగం చెందారు.

జగనన్నతోనే పేదల ఆర్థికాభివృద్ధి


బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : ఓటు అభ్యర్థిస్తున్న చైర్‌పర్సన్ సుప్రజ

కొడవలూరు : సీఎం జగనన్నతోనే పేదల ఆర్థికాభివృద్ధి సాధ్యమని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు విజయసాయిరెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డిలను గెలిపించాలని కోరుతూ మండలంలోని నార్తురాజుపాళెంలో మంగళవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే నేతలను గెలిపించుకుంటే గ్రామ సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు ఎర వేసే నాయకులను గెలిపించుకుంటే ఎన్నికల తర్వాత వారెక్కడుంటారో కూడా చెప్పలేని పరిస్థితి ఉంటుందని తెలిపారు. నార్తురాజుపాళేన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన ఘనత ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జిల్లాపై పూర్తి అవగాహన ఉన్న ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని, నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయగల ప్రసన్నకుమార్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జి.జ్యోతి, సర్పంచ్, ఉప సర్పంచ్‌లు బి.సుప్రియ, వీరి కళ్యాణి, సచివాలయాల మండల కన్వీనర్ కొండా శ్రీనివాసులురెడ్డి, నాయకులు ఎండీ కరిముల్లా, పేట మధు, కె.శ్రీనివాసులు, జి.జనార్ధన్‌రెడ్డి, సుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రసన్న కుటుంబసభ్యుల విస్తృత ప్రచారం

కొడవలూరు : కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సతీమణి గీతమ్మ, కోడలు పూజితారెడ్డి కొడవలూరులో మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రసన్న నియోజకవర్గంలో ఆరుసార్లు గెలుపొంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటున్నారన్నారు. అన్నివర్గాల ప్రజలను సొంత వారిలా ఆదరిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. ఎంపీగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గం, జిల్లా ఎంతగానో అభివృద్ధి చెందనున్నాయన్నారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపీటీసీ ప్రతాప్, సర్పంచ్ మారంరెడ్డి రంగారెడ్డి, నాయకులు నక్కా తిరుపతమ్మ, పొబ్బ రవి, నీలి నాగేశ్వరరావు, నక్కా చిన్నా పాల్గొన్నారు.

బుచ్చి నగర పంచాయతీలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : నగర పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 17వ వార్డులో గుంటూరు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మూడో వార్డు అరుంధతీయవాడ, హరిజనవాడ, బెస్తపాళెంలో కౌన్సిలర్ మోర్ల జయంతి, భరత్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. కార్యక్రమంలో నాయకులు పెంచలయ్య, శేఖరయ్య, హరేరామ తదితరులు పాల్గొన్నారు. ఐదోవార్డులో కౌన్సిలర్ షాహుల్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ కోవూరు అభ్యర్థి ప్రసన్నకుమార్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో షేక్ ముజ్జా, బుజ్జు, మస్తాన్, సలాం తదితరులు పాల్గొన్నారు.

జగన్ సీఎం కావడం తథ్యం

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావడం తథ్యమని నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ అన్నారు. పట్టణంలోని నాలుగో వార్డులో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో ఏడోసారి ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత కోడూరు మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్ ప్రవల్లిక, రసూల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

వెంకటాచలం : రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే శ్రీరామరక్షగా నిలుస్తాయని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య అన్నారు. మండలంలోని అబ్బిసాహెబ్ కండ్రిగలో ఆయన మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో గతంలో ఎవరూ చేయని విధంగా అభివృద్ధి పనులు చేయించారని తెలియజేశారు. ప్రజలకు అన్నివిధాలా అండగా నిలిచిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నిండు మనస్సుతో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

పూడిపర్తిలో..

మండలంలోని పూడిపర్తి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పూడిపర్తి గ్రామాభివృద్ధి కోసం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని ప్రజలకు తెలియజేశారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించారని వివరించారు. ప్రజా మద్దతు మరోసారి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఉండాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, కోడూరు రఘునాథరెడ్డి, డక్కిలి రమణయ్య, సర్పంచ్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో..

పొదలకూరు : పట్టణంలోని అగచాట్లపురం, బిరదవోలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామాలు, కాలనీల్లో మంత్రి కాకాణి చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, వార్డు సభ్యుడు మస్తాన్, నాయకులు ఖాదర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని గెలిపించండి

మనుబోలు : ఐదేళ్లుగా మనకు మేలు చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఓటు ద్వారా ఆశీర్వదించి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మనుబోలు, కట్టువపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేర్చిన ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు గుండాల ఆదినారాయణ, సన్నారెడ్డి జానకిరామిరెడ్డి, బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఏలూరు భాస్కర్‌రెడ్డి, మహేష్, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, సురేంద్ర, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

కాకాణిని ఆశీర్వదించండి

తోటపల్లిగూడూరు : సర్వేపల్లి అభివృద్ధికి కృషి చేస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని చింతోపు సర్పంచ్ లేబూరు మల్లికార్జున్, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్ అభ్యర్థించారు. మండలంలోని చింతోపులో స్థానిక నాయకులు, కార్యకర్తలు మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ టీడీపీ హామీలు నమ్మి మోసపోవద్దని, మంచి చేసిన ప్రభుత్వాన్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్నాటి వీరరాఘవులు, పార్టీ నాయకులు లేబూరు మహేష్, ఎండ్లూరు ఏడుకొండలు, జగన్నాటి శ్రీనివాసులు, ఇనుకుంటి సుధాకర్, జగన్నాటి మస్తానయ్య పాల్గొన్నారు.

పార్టీలో చేరిక...

చింతోపు ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ నుంచి పలువురు నాయకులు సర్పంచ్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో వైస్సార్సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో తమ్మిరెడ్డి మమత, ఆమె భర్త కృష్ణ, పలువురు కార్యకర్తలు ఉన్నారు.


కొడవలూరు : నార్తురాజుపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న చలపతిరావు


కొడవలూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న ప్రసన్న సతీమణి గీతమ్మ


రెండోవార్డులో ఎన్నికల ప్రచారంలో నాయకులు


వెంకటాచలం : అబ్బిసాహెబ్ కండ్రిగలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వెంకటశేషయ్య


వెంకటాచలం : పూడిపర్తి గ్రామంలో..


తోటపల్లిగూడూరు : చింతోపు పంచాయతీలో..


మనుబోలు: కట్టువపల్లిలో..


పొదలకూరు : అగచాట్లపురంలో..


పొదలకూరు : బిరదవోలులో..


మనుబోలు: ప్రచారం చేస్తున్న నాయకులు